

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 80 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 19, ఫిబ్రవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్











# కీలక సమావేశాలు..
# క్షేత్రస్థాయి సమీక్షలు !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అధికార పదవులు మనుషులను ఎంతలా మార్పులు చెందేలా చేస్తాయో ప్రస్తుత రాజకీయ పదవులు అనుభవిస్తున్న ప్రజా ప్రతినిధులను చూస్తే స్పష్టంగా అర్థమవుతుందని డాక్టర్ బరిగెల శివ విశ్లేషించారు.ప్రజల బతుకుల మార్పు కోసం ఎన్నిక చేసుకోబడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తుండడం ప్రధానంగా మారిపోయిందన్నారు.గత ప్రభుత్వం ఉద్యమాల పేరుతో తెలంగాణ ప్రజల్ని మోసగిస్తుందని ఉన్నత స్థాయిలో ప్రచారాలు తీయడమే కాకుండా ప్రజలకు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక హామీల అమలులో తీవ్రమైన జాప్యాన్ని కనపరుస్తూ దాటవేస్తుండడమే కాకుండా ప్రధాన మీడియా సంస్థలతో హామీలపై ఎక్కడలేని ప్రచారాలు కొనసాగిస్తూ ప్రజాసంక్షేమాల ప్రభుత్వ హామీలను నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏ ప్రభుత్వమైనా అధికారంలోనికి వచ్చాక ప్రజల మేలు కోరుకునే విషయంలో పూర్తి శ్రద్ధ వహిస్తూ ప్రజలను ఆదుకుంటుందని గుర్తుచేస్తూ గడుస్తున్న రెండు సంవత్సరాల పై కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో క్రమ'క్రమేన విఫలమవుతుందన్నారు.ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలతో సమావేశాలు జరుగుతున్న ప్రతి సందర్భంలో రాష్ట్ర ప్రయోజనాలను రాష్ట్ర అభివృద్ధిని రాష్ట్ర సంక్షేమలను రాష్ట్ర పాలన

- మిగతా 2లో..

ప్రజాభివృద్ధి కోసమా రాజకీయ
పలుకుబడి కోసమా
తెలంగాణకు ఏఐసీసీ చేస్తున్న మార్గదర్శకాలు
ఎంతవరకు పాటిస్తున్నారు
ప్రజా సంక్షేమలు పూర్తిగా అమలు అవుతున్నాయా
విజన్ తెలంగాణ ఎంతవరకు నిర్మితమవుతుంది
ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ చూరగొంటుందా ?
క్రమశిక్షణ కలిగిన కాంగ్రెస్
పార్టీ కలతప్పుతుందా ?
బలవంతపు పరిపాలనతో ఎన్నికల్లో
గట్టెక్కుతున్నారు
జాతీయ కాంగ్రెస్ పోరాటం దేశ రాజకీయాలను
శాసిస్తుంది
మూసీ నది ప్రక్షాళన పేరు మీద పెద్ద కాంట్రాక్టును
కొట్టే స్తున్న కాంగ్రెస్ పార్టీ
సోషల్ మీడియాలో బహిర్గతం అవుతున్న
మునిసిపల్ ఎన్నికల అక్రమాలు
డాక్టర్ బరిగెల శివ

## తెలంగాణ ఇంటర్ హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్

ఈసారి ఇంటర్ పరీక్షలు రాయనున్న 9.9 లక్షల మంది విద్యార్థులు

ఈరోజు ఇంటర్ హాల్ టికెట్ల విడుదల

ఎగ్జామ్ సెంటర్లను ఈజీగా గుర్తించేందుకు క్యూఆర్ కోడ్ ముద్రణ



6

## తెలంగాణలో అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి పీపీపీని ప్రోత్సహిస్తున్నాం: శ్రీధర్ బాబు

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న శ్రీధర్ బాబు

అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు

పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయన్న మంత్రి

2



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

6

## హైకోర్టులో రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై విచారణ


2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డిపై రెండు కేసులు

గండ్ర వెంకటరమణారెడ్డి ఫిర్యాదుతో కేసులు నమోదు

క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి

కోర్టు హాజరు నుంచి మినహాయించిన హైకోర్టు

2





## ఈ నెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు, 28న బడ్జెట్

23వ తేదీన మంత్రివర్గ సమావేశం

10 నుంచి 15 రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు

మొదటి రోజు గవర్నర్ ప్రసంగం

6

# హైకోర్టులో రేవంత్ రెడ్డి క్వాష్ పిటిషన్‌పై విచారణ


**2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డిపై రెండు కేసులు**
**గండ్ర వెంకటరమణారెడ్డి ఫిర్యాదుతో కేసులు నమోదు**
**క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన ముఖ్యమంత్రి**
**కోర్టు హాజరు నుంచి మినహాయించిన హైకోర్టు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తనపై భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులు కొట్టివేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ చేపట్టింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచార సభలలో తనపై నిరాధార, అనుచిత ఆరోపణలు చేశారంటూ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఫిర్యాదు చేయడంతో రేవంత్ రెడ్డిపై రెండు కేసులు నమోదయ్యాయి. భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్‌లలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు ధర్మాసనం కోర్టులో హాజరునుంచి ముఖ్యమంత్రికి మినహాయింపు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయడానికి గండ్ర వెంకటరమణారెడ్డి న్యాయవాది సమయం కోరడంతో తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేసింది.

# మంత్రుల అవినీతి, వారికి చెంచాగిరి చేస్తున్న ఐఏఎస్ అధికారుల జాబితా మా వద్ద ఉంది: బండి సంజయ్

**అవినీతి మంత్రుల చిట్టా తమ వద్ద ఉందన్న బండి సంజయ్**
**ఢిల్లీ పెద్దలకు మూటలు పంపించడానికే కాంగ్రెస్ అధికారంలో ఉందని విమర్శ**
**2029 నాటికి దేశంలో ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండదని జోస్యం**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ మంత్రుల అవినీతి చిట్టా తమ వద్ద ఉందని, ఇంకా బయటకు తీస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంత్రులు చేస్తున్న అవినీతి ఆధారాలను సేకరిస్తున్నామని, ఈ మంత్రులకు కొందరు ఐఏఎస్ అధికారులు చెంచాగిరి చేస్తున్నారని ఆరోపించారు. మంత్రులకు చెంచాగిరి చేస్తున్న అధికారులు వాళ్లు సంపాదించుకుంటూ, మంత్రులకు ఎలా కూడబెడుతున్నారో తమకు తెలుసని అన్నారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు మూటలు పంపించడానికే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉందని బండి సంజయ్ అన్నారు. ఒక్కో మంత్రి అవినీతి చిట్టా విప్పుతామని హెచ్చరించారు. అవినీతికి సంబంధించి ఆడియో రికార్డులు తమ వద్ద ఉన్నాయని అన్నారు. 2029 నాటికి దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండదని జోస్యం చెప్పారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలకు చెంప చెళ్లుమనిపించామని బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ బరితెగించి అధికార కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కయిందని ఆరోపించారు. బీజేపీని అడ్డుకునేందుకు ఆ మూడు పార్టీలు ఒక్కటయ్యాయని మండిపడ్డారు. తన మిత్ర పక్షం మజ్లిస్ కోసమే హైదరాబాద్‌ను ముఖ్యమంత్రి మూడు ముక్కలు చేశారని ఆరోపించారు.

# తెలంగాణలో అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి పీపీపీని ప్రోత్సహిస్తున్నాం: శ్రీధర్ బాబు

**ఏఐ ఇంపాక్ట్ సదస్సులో పాల్గొన్న శ్రీధర్ బాబు**
**అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు**
**పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయన్న మంత్రి**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

అమెరికా టెక్ దిగ్గజాలతో కలిసి తెలంగాణలో పీపీపీని ప్రోత్సహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని భారత మండపంలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఆయన పాల్గొన్నారు. అమెరికా, ఇండియా వాణిజ్య మండలి ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కృత్రిమ మేధ (ఏఐ) ఆవిష్కరణలకు తెలంగాణ వేదికగా ఉందని మంత్రి అన్నారు. పెట్టుబడిదారులకు ఐటీ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వ స్థిరమైన విధానాల కారణంగా ఏఐ పరిశోధనలకు రాష్ట్రం వేదికగా మారింది. ప్రజాసేవల్లోనూ ఏఐ ద్వారా వేగంగా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

# కీలక సమావేశాలు క్షేత్రస్థాయి సమీక్షలు

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి విలువలను వివరిస్తున్నామంటూ తెలంగాణ ప్రజాప్రతినిధులు తెలియజేయడం ఏదైతే ఉందో రాష్ట్ర ప్రజలనే కాకుండా జాతీయ కాంగ్రెస్ అధినాయకత్వాన్ని మోసగించే ప్రయత్నం చేస్తుందని గుర్తు చేశారు.చెప్పిందే చేయాలి చేసేదే చెప్పాలి అనే సూత్రాన్ని పాటించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారి తప్పుతుందని రాష్ట్రంలో ఒక రకమైన పాలన దేశవ్యాప్తంగా మరో రకమైన పోరాటాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర పాలనలో జరుగుతున్న విభిన్న అంశాల పట్ల చాలా సందర్భాల్లో అసంతృప్తిగా ఉన్నట్లుగా తెలుస్తుందన్నారు.ఒకానొక సందర్భంలో ఏఐసీసీ ప్రధాన నాయకుడు రాహుల్ గాంధీ ప్రజా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు బిజెపి అనుబంధ తొత్తులుగా పనిచేస్తున్నారని హెచ్చరించడం ప్రముఖ ప్రాధాన్యతను సంతరించుకునే విషయంగా పరిగణించాల్సి ఉన్నప్పటికిని రాష్ట్ర ప్రభుత్వం దానిని సునాయాసంగా తోసిపుచ్చడం ఆశ్చర్యంగా ఉందన్నారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న అధికార పార్టీ బిజెపి తెలంగాణ రాష్ట్రానికి నిధులను విడుదల చేయడంలో మొండి పట్టుదలను ప్రదర్శిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వంతో దోస్తీ కుదురుచుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ విలువలను దిగజారుస్తుందని ప్రజలు విమర్శించారు.రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం నిధులు ఇస్తుందన్న మాట పచ్చి మోసం అన్నారు.ఎయిర్పోర్ట్ నిర్మాణాలకు శంకుస్థాపనలు జరిగి సంవత్సరం గడుస్తున్న అమలులో అడుగు ముందుకు వేయకపోవడం పలు విమర్శలకు దారితీస్తుందన్నారు.రైతు భరోసా సంవత్సరానికి రెండుసార్లు విడుదల చేయడం అనేది ఇంచుమించు సంవత్సరం దాటిపోతుందన్నారు.సంక్షేమ పథకాల్లో ప్రధాన సంక్షేమ పథకాల అమలు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం ప్రశ్నార్థకంగా ఉందన్నారు.పాలనాపరమైన నిర్ణయాలలో ఒకరి శాఖలో మరొకరు తలదూరుస్తూ రాష్ట్ర పాలనను అభాసపాలు చేస్తుండగా విపరీతమైన ప్రజాసొమ్ముతో ప్రజా వేదికలు ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమ పథకాలన్నీ పక్కాగా అమలు పరుస్తున్నామని అబద్ధాల మీద అబద్ధాలు పలకడం వినడానికి విడ్డూరంగా ఉందన్నారు.ప్రస్తుతం రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన నడుస్తున్న తీర్పట్ల తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రెడ్డి ఐ అండ్ పీఆర్ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి అర్హులైన జర్నలిస్టులే కాకుండా పాత జీవో ఆధారంగా 43 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్స్ మంజూరు చేస్తూ మేలు చేస్తున్నామని బహిరంగ పత్రిక ప్రకటనలు చేసి చివరకు 252 జీఓ ప్రకారం అక్రిడియేషన్స్ విడుదల చేస్తుండడం పట్ల జర్నలిస్టు సమాజంపై ప్రభుత్వానికి ఉన్న కక్ష కుట్రలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని ఉపయోగించి జర్నలిజాన్ని, జర్నలిస్టులను అణిచివేయగలదేమో గాని జర్నలిస్టుల ఆలోచన విధానాన్ని జర్నలిజం రాష్ట్ర ప్రజల్ని ప్రభావితం చేయడాన్ని ఏమాత్రం అడ్డుకోగలలేదన్న సంగతిని మర్చిపోవద్దన్నారు.ప్రశ్నిస్తున్న మీడియాను పగబట్టడంలో చూపిస్తున్న శ్రద్ధ ఆంధ్ర మీడియాకు అన్ని రాయితీలు కల్పించడంలో ప్రభుత్వం ఎందుకు ఆలోచన చేయడం లేదంటూ సూటిగా నిలదీశారు.ప్రభుత్వం ఏం చేసినా మెచ్చుకొని మెడల మీద వేసుకొని రాసే హీనమైన స్థితికి పత్రికలకు దిగజారడం అలాంటి వాళ్లకు తెలంగాణ మీడియా అకాడమీ సమూహం ఎక్కడలేని భద్రతను కల్పిస్తూ ప్రభుత్వం ద్వారా కావలసిన రాయితీలను నిధులను అక్రిడిటేషన్స్ ను ఇప్పించడంలో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.మూసీ నది ప్రక్షాళన పేరు మీద లక్షల కోట్ల రూపాయలు టెండర్ కు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర భారీ నీటిపాయాల శాఖ అనుమతులతో పాటు ఎన్విఎఫ్ఏ అనుమతులు పొందుకోకుండానే టెండర్లు పిలవడం వెనకాల రాజకీయ లబ్ధితో పాటు ఆర్థిక అభివృద్ధి దాగి ఉందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.ప్రజలకు జరగవలసిన అభివృద్ధిని సాగదీస్తూ సాకులు చెబుతున్నారే తప్ప సకాలంలో ప్రజలకు కావలసిన సదుపాయాలను కల్పిస్తూ మేలు చేకూరుద్దామన్న ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోతుందన్నారు.నాయకులది ఐక్యత లోపం ప్రజా ప్రతినిదులది మంత్రి పదవుల లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుకునే ప్రతి ప్రజా ప్రతినిధి ప్రతి మంత్రి ప్రతి నాయకుడు కేవలం నియోజకవర్గం ప్రజాసంక్షేమాలను అభివృద్ధి చేసుకుంటూ పోతే రాష్ట్రం అభివృద్ధి ఎందుకు చెందదని సూటిగా ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్టిఐ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని లక్షల కొద్ది ఆర్టిఐ వినతి పత్రాలు చెత్తబుట్టలో పారవేయబడుతూ రాష్ట్రవ్యాప్తంగా అవినీతి కుంభకోణాలను అవినీతి కుబేరులను అవినీతి వ్యవస్థలను అవినీతి వ్యవస్థాపకులను తయారు చేసుకుంటూ పోతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్ర ప్రజల యోగక్షేమాలు కోరుకునే ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విధివిధానాలను అవలంబిస్తున్నదని కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తున్నామంటూ ప్రమాణ పూర్వకంగా హామీలు ఇస్తున్న ప్రజాప్రతినిధులు మంత్రులు నాయకులు ఆయా నియోజకవర్గాల్లో ఎంత శాతం ప్రజలను ఆకర్షిస్తున్నారో గుండెల మీద చేయి వేసుకొని చెప్పాలన్నారు.ఢిల్లీ పెద్దలతో సమావేశాలు రాష్ట్ర పరిధిలో సమీక్షలు ఎవరి అభివృద్ధి కోసం ఎవరి మేలు కోసం ఎవరి సంక్షేమం కోసం పాటుపడుతున్నారో ఆర్థిక లావాదేవీలు అభివృద్ధి పరంగా ఎదుగుదలను అనుభవిస్తున్న నాయకుల ఆస్తుల విలువలు తెలంగాణ సమాజం ముందు బయట పెట్టబోతుందని స్పష్టంగా విశ్లేషించారు.ప్రభుత్వం హామీలు అమలు పరచడం ఏమోగానీ ప్రజల అణిచివేతను ప్రతిపక్షాలను కక్ష సాధింపు చర్యలకు గురిచేయాలనేది మాత్రం పనికట్టుకుని చేస్తున్నట్టుగా ప్రజా పాలన అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందన్నారు.



# ఆత్మకూరులో సోలార్ ప్యానల్ ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



హన్మకొండ, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)

మోడల్ సోలార్ విలేజ్ ప్రోగ్రాం కింద ఎంపికైన ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరులో లబ్ధిదారు ఇంటి పై ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ఉత్పాదక యూనిట్‌ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. సౌర విద్యుత్ ప్యానల్ వద్ద ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం గ్రామంలో అమలు చేస్తున్న మోడల్ సోలార్ విలేజ్ ప్రణాళికపై అధికారులు వివరాలు వెల్లడించారు. గ్రామంలోని 1171 గృహ జ్యోతి సర్వీసులకు ప్రతి ఇంటికి 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇళ్లలో వినియోగానికి సరిపడే విద్యుత్‌తో పాటు మిగిలిన విద్యుత్‌ను నెట్ మీటరింగ్ విధానం ద్వారా గ్రిడ్‌కు అనుసంధానం చేయడం వల్ల వినియోగదారులకు అదనపు ఆదాయం లభిస్తుందని అధికారులు వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న 468 వ్యవసాయ పంపుసెట్లకు 7.5 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.48.35 కోట్ల వ్యయం (ఎంఎన్‌ఆర్‌ఈ రాయితీ మినహా) అవుతుందని, ఈ ఖర్చును తెలంగాణ ప్రభుత్వం భరించి గృహాలు మరియు వ్యవసాయ పంపుసెట్లకు ఉచితంగా అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పనులను తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్వరి, విద్యుత్ శాఖ ఎస్‌ఈ మధుసూదన్ రావు, డీఈ మల్లికార్జున్, టీజీ రెడ్కో డీఎం మహేందర్ రెడ్డి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, విద్యుత్ ఖర్చును తగ్గించడమే కాకుండా అదనపు ఆదాయం కల్పించే దిశగా ఈ మోడల్ సోలార్ విలేజ్ ప్రణాళిక ముందడుగు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



# తార్నాక జర్నలిస్టులకు ఘన సన్మానం -- ఫైనల్ విజేతలతో ఆత్మీయ సమావేశం





తార్నాక (హైదరాబాద్), 19 ఫిబ్రవరి 2026 (జై భీమ్ న్యూస్)

తార్నాక క్రికెట్ జర్నలిస్టు టీం ఫైనల్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన సందర్భంగా, జి. కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాంచంద్రం తార్నాకలోని తన నివాసంలో విజేతలైన జర్నలిస్టులను ఆత్మీయంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. జర్నలిస్టు సోదరుల పిలుపు మేరకు నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రతి జర్నలిస్టును పేరు పేరున పిలిచి అభినందనలు తెలియజేశారు. క్రీడా రంగంలోనూ, మీడియా రంగంలోనూ సమాన నిబద్ధతతో ముందుకు సాగుతున్న జర్నలిస్టుల కృషిని ప్రశంసించారు. ఫైనల్ మ్యాచ్‌లో టీమ్ స్పిరిట్, క్రమశిక్షణ, ఐక్యత, సమన్వయం విజయంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. కష్టపడి సాధించిన ఈ విజయం తార్నాక జర్నలిస్టుల ప్రతిష్ఠను మరింత పెంచిందన్నారు. జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులని, నిజాయితీగా వార్తలను ప్రజలకు అందించడం వారి బాధ్యత అని తెలిపారు. అదే సమయంలో క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ స్నేహబంధాలను బలపరచడం అభినందనీయం అన్నారు. ప్రతి సభ్యుడికి శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బరిగెల శివ (జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్), కెప్టెన్ రాజు, జీవన్ రెడ్డి, కిరణ్, విజయ్, దినేష్, రవి, హరీష్ తిరుమల, గణేష్, నరసింహ రాజ్, పనిద్ర, విశ్వం, వెంకట్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగి, పరస్పర చర్చలు, అభిప్రాయాల మార్పిడితో మరింత ఉత్సాహాన్ని నింపింది. మొత్తానికి, తార్నాక జర్నలిస్టు టీం విజయం సందర్భంగా జరిగిన ఈ సన్మాన కార్యక్రమం జర్నలిస్టుల ఐక్యతను మరింత బలపరిచిన సందర్భంగా నిలిచింది.

# సమాజ మార్పుకు "పంచపరివర్తన్"





### వరంగల్‌లో రామ్ మాధవ్ విస్తృత ప్రసంగం

**వరంగల్, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

సమాజంలో సమూల మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) తన శతాబ్ది ఉత్సవాల సందర్భంగా "పంచపరివర్తన్" పేరుతో ఐదు ప్రధాన సంస్కరణాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు సంఘ్ జాతీయ నేత రామ్ మాధవ్ వెల్లడించారు. వరంగల్ మహానగర శాఖ ఆధ్వర్యంలో హంటర్ రోడ్‌లోని ఒక ప్రైవేట్ వేడుకల మందిరంలో బుధవారం రాత్రి నిర్వహించిన "ప్రముఖులతో సంభాషణ" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ సంస్థ అయినా వందేళ్లు పూర్తి చేయడం సాధారణ విషయం కాదని, సాధారణంగా ఆస్తులు, భవనాలు మాత్రమే మిగులుతాయని అన్నారు. అయితే ఆర్.ఎస్.ఎస్ మాత్రం ప్రజల ఆదరాభిమానాలను సంపాదిస్తూ వందేళ్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారం లేకుండానే ప్రజల మద్దతుతో శతాబ్దిని చేరుకున్న సంస్థగా సంఘ్ నిలిచిందన్నారు. 1925లో కేశవ్ బాలిరామ్ హెడ్గేవార్ స్థాపించిన సంఘ్ తొలి దశలో దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేసిందని తెలిపారు. 1948లో మహాత్మా గాంధీ హత్య నేపథ్యంలో సంఘంపై నిషేధం విధించినప్పటికీ, స్వయంసేవకుల పట్టుదలతో మళ్లీ ప్రజల్లో స్థిరపడిందన్నారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో మరోసారి నిషేధానికి గురైనా, అనంతరం అన్ని రంగాల్లో విస్తరించి జాతీయ శక్తిగా ఎదిగిందని వివరించారు. సంఘ్‌ను అర్థం చేసుకోవడం కష్టమని, అపార్థం చేసుకోవడం సులభమని వ్యాఖ్యానించారు. శతాబ్దీ సందర్భంగా ప్రకటించిన "పంచపరివర్తన్"లో ఐదు ప్రధాన అంశాలు ఉన్నాయని తెలిపారు. కుల, మత భేదాలను తొలగించి సామాజిక సమరసత సాధించడం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, స్వదేశీ భావనను ప్రోత్సహించడం, పౌరులు రాజ్యాంగం-చట్టాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో జీవించేలా చేయడం, భారతీయ కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి అంశాలపై సంఘ్ రాబోయే రోజుల్లో విస్తృత కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. ఈ ఐదు అంశాలను సమాజంలోని ప్రతి వ్యక్తి ఆచరించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడంలో సమాజమంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్ వరంగల్ విభాగ్ సంఘచాలక్ ఆచార్య చిలకమారి సంజీవ, వరంగల్ మహానగర్ సంఘచాలక్ డాక్టర్ బందెల మోహన్ రావుతో పాటు నగరంలోని ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభ అనంతరం సభికులు అడిగిన పలు ప్రశ్నలకు రామ్ మాధవ్ సమాధానమిచ్చారు.

# ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తాం

### ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
### రేకుల గది నుంచి సొంత ఇంటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా పరిగి మండలం చిగురాల్ పల్లి గ్రామానికి చెందిన మల్లమ్మ కుటుంబం చిన్న రేకుల టాయిలెట్ గదిలో నివసిస్తున్నారని పత్రికల్లో వచ్చిన వార్తలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఈరోజు ఘనంగా గృహప్రవేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు. లబ్ధిదారులు మాట్లాడుతూ... తమ సొంత ఇంటి కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ఇంతకాలం కష్టాల్లో జీవించాం... ఇప్పుడు మా పిల్లలకు సురక్షితమైన ఇల్లు కల్పించిన ప్రభుత్వానికి ఎప్పటికీ రుణపడి ఉంటాం" అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. "రోటీ, కపుడా ఔర్ మకాన్ ప్రతి ఒక్కరికీ అందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం" అని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందజేస్తూ, ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. పరిగి నియోజకవర్గానికి సంబంధించిన రూ. 110 కోట్ల కరెంట్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని చెప్పారు. రైతులకు సంవత్సరానికి రూ.12,000 వేల చొప్పున రైతు భరోసా కింద త్వరలో తొలి విడతగా రూ. 6,000 వేలు నేరుగా ఖాతాల్లో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే టీఆర్ఆర్ కోరారు.







# హనుమకొండలో జాబ్ మేళా

### 30 ఖాళీల భర్తీకి ఈ నెల 21న ఇంటర్వ్యూలు

**హన్మకొండ, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహించనున్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి వెల్లడించిన ప్రకారం, ఈ జాబ్ మేళా హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (ఎంసీసీ వరంగల్) ప్రాంగణంలో ఉదయం 11 గంటల నుండి ప్రారంభమవుతుంది. ఈ జాబ్ మేళాలో మొత్తం 30 ఖాళీలను భర్తీ చేయనున్నారు. యంగ్ ఇండియా సంస్థలో మార్కెటింగ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 10 ఖాళీలు ఉన్నాయి. వయోపరిమితి 18--30 సంవత్సరాలు. ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలి. స్టైపెండ్‌గా నెలకు రూ.12,000, ఆన్‌రోల్ ఉద్యోగులకు రూ.30,000 వరకు వేతనం, ఉచిత భోజనం మరియు వసతి సౌకర్యం కల్పించనున్నారు. పని ప్రదేశాలు హనుమకొండ, వరంగల్. క్యాపిటల్ వింగ్ సంస్థలో టెలికాలర్స్ పోస్టులకు 10 ఖాళీలు ఉన్నాయి. 18--30 సంవత్సరాల వయస్సు కలిగి, ఇంటర్ లేదా డిగ్రీ అర్హత ఉండాలి. నెలకు రూ.12,000 వేతనం అందించనున్నారు. ఉద్యోగ ప్రదేశాలు హనుమకొండ, కరీంనగర్, హైదరాబాద్. విజయ ఫర్టిలైజర్స్ సంస్థలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 10 ఖాళీలు ఉన్నాయి. 18--35 సంవత్సరాల వయస్సు కలిగి, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ అర్హత ఉండాలి. నెలకు రూ.15,000 వేతనంతో పాటు ఉచిత భోజనం, వసతి సౌకర్యం కల్పించనున్నారు. పని ప్రదేశం వరంగల్. అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హత సర్టిఫికేట్లు, బయోడేటాతో ఈ నెల 21న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు 7893394393 నంబర్‌ను సంప్రదించవచ్చు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతకు విజ్ఞప్తి చేసింది.




# ఈ నెల 24న ఏపీ కేబినెట్ భేటీ

### సీఎం చంద్రబాబు అధ్యక్షతన 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ భేటీ
### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
### వివిధ శాఖల ఉన్నతాధికారులు 23వ తేదీ ఉదయం 11 గంటలలోపు ప్రతిపాదనలు పంపాలని ఆదేశం

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

ఏపీ మంత్రిమండలి సమావేశం ఈ నెల 24వ తేదీన జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వెలగపూడి సచివాలయంలో క్యాబినెట్ మీటింగ్ హాలులో మంత్రిమండలి సమావేశం జరుగుతుంది. ఈ మేరకు సీఎస్ విజయానంద్ నిన్న ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశానికి సంబంధించి అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు నిర్ణీత ఫార్మెట్ లో తమ ప్రతిపాదనలను 23వ తేదీ ఉదయం 11 గంటల లోపు పంపాలని ఉత్తర్వుల్లో సీఎస్ పేర్కొన్నారు. కాగా, కేబినెట్ భేటీలో ఇటీవల జరిగిన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) ఆమోదించిన రూ.29,021 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేయనున్నారు. అలానే వివిధ కీలక అంశాలపై చర్చించి ఆమోదించడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించి మంత్రులకు సీఎం కీలక సూచనలు చేయనున్నారు.

# ఫ్రీ బస్ కోసం మరో రూ.75 కోట్లు వృధా ఖర్చు

### ఒక్కో స్మార్ట్ ఖరీదు రూ.1500
### రూ.75 కోట్లు ఖర్చు చేసి 5 లక్షల మందికి మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు ఇవ్వనున్న తెలంగాణ ప్రభుత్వం





**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్సు పథకం కోసం మహిళలందరికీ ప్రత్యేకంగా స్మార్ట్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం. జూన్ 2వ తేదీ నుండి ప్రతీ జిల్లాలో ఒక్కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని స్మార్ట్ కార్డులు జారీ చేయాలని నిర్ణయం. పైలట్ ప్రాజెక్టులో దాదాపు 5 లక్షల మహిళలకు స్మార్ట్ కార్డులు దక్కనున్నట్లు, దానికి రూ.75 కోట్లు ఖర్చు అవుతాయని, ఆ ఖర్చు అంత ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేసిన ఆర్టీసీ యాజమాన్యం. 5 లక్షల కార్డులకు రూ.75 కోట్లు అంటే ఒక్కో కార్డు దాదాపు రూ.1500 ఖర్చు అవుతుందా అని విమర్శిస్తున్న విశ్లేషకులు.

# రైతులకు ఉచిత భూ సేవలు

### ఈ నెల 28 వరకు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు



**హన్మకొండ, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా రైతులకు ప్రభుత్వం శుభవార్త అందించింది. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ భూములకు సంబంధించిన వివిధ రకాల దరఖాస్తులు, పంట బీమా, పీఎంకిసాన్ వంటి పథకాల అంశాలు, భూముల మ్యూటేషన్, భూ రికార్డుల సవరణలు తదితర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా గ్రామాల వారీగా రైతుల సమస్యలను నమోదు చేసి, వాటిని తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తమ సమస్యలను సంబంధిత గ్రామ సచివాలయాలు లేదా వ్యవసాయ అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమం ఫిబ్రవరి 28, 2026 వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. గడువు లోపు రైతులు తమ భూ సమస్యలను నమోదు చేసుకుని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతుల భూములకు సంబంధించిన పెండింగ్ సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికార యంత్రాంగం కోరింది.

# చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయం

### రూ.25 వేల ప్రోత్సాహకం

**హన్మకొండ, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**



రాష్ట్రంలోని చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక సహాయం ప్రకటించింది. ఆగస్టు 7, 2026న రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఈ ప్రోత్సాహక పథకం అమలు చేయనున్నట్లు అధికారిక ప్రకటనలో వెల్లడించారు. ఈ పథకం ద్వారా అర్హులైన చేనేత కార్మికులకు రూ.25,000 ఆర్థిక సహాయం అందించనున్నారు. ఈ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడం, కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడం ఈ పథక లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. అర్హతలు - 31-12-2025 నాటికి 30 సంవత్సరాలు పైబడిన వారు అర్హులు. చేనేత రంగంలో కనీసం 10 సంవత్సరాల అనుభవం ఉండాలి. చేనేత డిజైనర్లకు 25 సంవత్సరాలు పైబడిన వారు అర్హులు కాగా, కనీసం 5 సంవత్సరాల అనుభవం అవసరం. దరఖాస్తులు 31-03-2026 లోపు సంబంధిత సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయాల్లో సమర్పించాలి. అవసరమైన ధృవపత్రాలు జత చేయాలని సూచించారు. 15-05-2026 లోపు అర్హులైన వారికి నిధులు విడుదల చేసి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. చేనేత కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# హనుమకొండలో దళిత కుటుంబాలకు నీరు, విద్యుత్ పునరుద్ధరణకు టిజి హెచ్.ఆర్.సి ఆదేశాలు

**హన్మకొండ, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ చెరబండ రాజు నగర్‌లో నివసిస్తున్న 30 మంది షెడ్యూల్డ్ కులాల కుటుంబాలకు తక్షణమే తాగునీరు, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (టీజీఎచ్‌ఆర్‌సీ) మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. గౌరవ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ నం. 593 మరియు 663 / 2026 ఫిర్యాదులపై విచారణ చేపట్టిన కమిషన్, బాధిత కుటుంబాలకు చట్టబద్ధమైన హౌస్‌సైట్ పట్టాలు ఉన్నప్పటికీ తాగునీటి సరఫరాను అక్రమంగా నిలిపివేయడం, ఇళ్ల కూల్చివేత బెదిరింపులు చేయడం, కుల ఆధారిత వివక్షకు గురిచేయడం రాజ్యాంగంలోని సమానత్వ హక్కు, గౌరవప్రద జీవన హక్కులకు విరుద్ధమని గమనించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, టీజీ-ఎన్‌పీడీసీఎల్ అధికారులకు తక్షణమే నీరు, విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని కమిషన్ ఆదేశించింది. అలాగే బలవంతపు ఖాళీ చేయింపు చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కుల ఆధారిత బెదిరింపులు, వేధింపులను అరికట్టి బాధితులకు రక్షణ కల్పించాలని సూచించింది. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి మరియు డీజీపీ ఈ ఆదేశాల అమలును పర్యవేక్షించాలని కోరింది. సంబంధిత అధికారుల నుండి నివేదికలు కోరిన కమిషన్, తదుపరి అనుసరణ పరిశీలన కోసం కేసును 09 మార్చి 2026కు వాయిదా వేసింది.

ఈ ఫిర్యాదును ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ సమక్షంలో కమిషన్ ముందుకు సమర్పించగా, ఆయనతో పాటు దాస్యం వినయ్ భాస్కర్, గెల్లు



శ్రీనివాస్ యాదవ్ , న్యావాడి శ్రీ వేణుగోపాల్ రావు, బీఆర్‌ఎస్‌వి ఉపాధ్యక్షుడు శ్రీ టి. బాలూ, బీఆర్‌ఎస్ లీగల్ సెల్‌కు చెందిన శ్రీ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ క్రీడల్లో జోరు కొనసాగిస్తూ వరంగల్ కమిషనరేట్



**(వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్)**

సైబారబాద్ కమిషనరేట్ ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు మూడవ రోజైన గురువారం రోజున కూడా జోరును కోనసాగిస్తున్నారు. ఈ క్రీడల్లో ఇప్పటి వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన క్రీడాకారులు మొత్తం 42 పతకాలను సాధించగా ఇందులో 9 స్వర్ణ పతకాలు, రంజిత పతకాలు 15, కాంస్య పతకాలు 18 వున్నాయి. ఇప్పటి వరకు సాధించిన పతకాల్లో ప్రధానంగా అర్చరీ క్రీడల్లో పోలీస్ క్రీడాకారులు అద్బుత ప్రదర్శన చేస్తూ ఈరోజు ఇండియన్ ఒలంపిక్ విభాగంలో ఎస్.ఐ అనిల్ కుమార్ స్వర్ణం గెలుచుకోగా, మరో క్రీడాకారుడు చలపతి కాంస్య పతకాన్ని సాధించాడు. ఇదే ఆర్చరీ క్రీడాంశంలో టీం విభాగం వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులు ఎస్.ఐ ఆనిల్ కుమార్, ఎస్.ఐ మహేందర్ కానిస్టేబుళ్ళు రాహుల్, చలపతి బృందం స్వర్ణ పతకాన్ని సాధించారు. మరో క్రీడాంశంలో హ్యామర్ త్రో లో కానిస్టేబుల్ సురేందర్ సవర్ణ పతకం గెలుచుకోగా, వెయిట్ లిప్పింగ్‌లో మహిళా కానిస్టేబుల్ భువనేశ్వరి రజిత పతకాన్ని సొంతం చేసుకుంది. పవర్ లిఫ్టింగ్ క్రీడలో కానిస్టేబుల్ కళ్యాణి రజితం, హెడ్ కానిస్టేబుల్ సుజాత, లత, కానిస్టేబుల్ సర్వేశ్ కాంస్య పతకాలను సాధించారు. ఆలాగే మరి కొన్ని క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడాకారులు వివిధ క్రీడల్లో ఫైనల్స్ చేరుకోవడంతో పతకాలను ఖాయం చేసుకున్నారు. ఈ సందర్బంగా పతకాలను సాధించిన పోలీస్ క్రీడాకారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, టీం మేనేజర్ నాగయ్య క్రీడాకారులకు అభినందనలు తెలియజేసారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి - ఒకరికి తీవ్ర గాయాలు

ఖాజీపేటలో విషాదం



**ఖాజీపేట, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్రమాదంలో ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందగా, మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటన ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది. పోలీసుల వివరాల ప్రకారం, దర్గా ప్రాంతానికి చెందిన పొతరబోయిన శివకుమార్ (22) ఫిబ్రవరి 18న రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో తన స్నేహితులు దినేష్, రోహిత్‌లతో కలిసి ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల ఏర్పాట్లలో పాల్గొన్నాడు. ఖాజీపేట దర్గా బస్టాండ్ వద్ద జెండా ఎగురవేయడానికి ఇనుప స్తంభాన్ని నిలబెడుతుండగా, అది ప్రమాదవశాత్తు పైన ఉన్న 11కేవీ హైటెన్షన్ విద్యుత్ తీగలకు తగిలింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రవహించి శివకుమార్, దినేష్‌లు తీవ్రంగా షాక్‌కు గురయ్యారు. స్థానికులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించగా, శివకుమార్ మార్గమధ్యలోనే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన దినేష్ ప్రస్తుతం ఎంజి ఎంహాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. మృతుడి తండ్రి పొతరబోయిన నర్సయ్య ఫిర్యాదు మేరకు ఖాజీపేట పోలీసులు క్రైమ్.నం. 43/2026 కింద యూ/ఎస్ 194 బిఎన్ఎస్ఎస్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ బి. శివ తెలిపారు. హైటెన్షన్ విద్యుత్ లైన్ల సమీపంలో కార్యక్రమాలు నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

## వెన్నం సోదరులకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శ..

రెడ్యాల లో రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి నివాళులు..

**మహబూబాబాద్. జై భీమ్ న్యూస్**



బిగ్ టీవీ గ్రూప్స్ చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి తండ్రి వెన్నం రాఘవేందర్ రెడ్డి ఈనెల 11న మృతి చెందగా, గురువారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రెడ్యాల గ్రామానికి వెళ్లి స్వర్గీయ వెన్నం రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెన్నం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కీర్తిశేషులు రాఘవేందర్ రెడ్డి మృతి తీరని లోటని పేర్కొన్నారు. వ్యవసాయం పట్ల మక్కువతో స్వగ్రామంలోనే ఉండి చివరి వరకు రైతుగా సేవలందించిన ఆయన గ్రామాభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి, రాష్ట్ర అధికార ప్రతినిధి నలమాస శ్రీకాంత్ గౌడ్, గందసిరి వేణు, ఇస్మాయిల్ గుగులోత్ సంతోష్ తెలంగాణ జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై వివాదం

ప్రజల అనుమతి లేకుండా చర్యలు ఆపాలని డిమాండ్



**హైద్రాబాద్, జనవరి 25 (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ నగరానికి జీవనాడిగా పేరుగాంచిన మూసి రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు అమలుపై వివాదం ముదురుతోంది. సమగ్ర ప్రణాళిక, సామాజిక--పర్యావరణ ప్రభావ అధ్యయనాలు లేకుండానే ప్రభుత్వం చర్యలు చేపడుతోందని స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తలు, ప్రజాస్వామిక వాదులు ఆరోపిస్తున్నారు. గత అనేక దశాబ్దాలుగా మూసీని శుభ్రపరచాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం పునరుజ్జీవన పేరుతో నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని బలవంతంగా తరలించే ప్రయత్నం చేస్తోందని వారు అంటున్నారు. ఇప్పటికే 'హైడ్రా' చర్యల ద్వారా వందలాది ఇళ్లు కూల్చివేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిగతా కుటుంబాల జీవనోపాధి, గృహ హక్కులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని బాధితులు చెబుతున్నారు. జనవరి 16న జి.ఓ. నెంబర్ 16 జారీ చేసి, 19న ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధులకు గండిపేట నుంచి బాపూఘాట్ వరకు సుమారు 9 కిలోమీటర్ల పరిధిని పరిశీలించేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. మొదటి దశ పనుల కోసం సుమారు రూ.4,100 కోట్ల రుణం పొందే యత్నం జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. అయితే ప్రాజెక్టుకు సంబంధించిన సామాజిక, పర్యావరణ ప్రభావ అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రజలకు వెల్లడించలేదని ఆందోళనకారులు పేర్కొంటున్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వకుండా, కేవలం ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టీడీఆర్) సర్టిఫికెట్లు ఇచ్చి ప్రజలను వెళ్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. మూసీ పునరుజ్జీవన పేరుతో నది ఇరువైపుల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే యత్నం జరుగుతోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ చర్యలను ఖండిస్తూ కార్మిక్ హక్కుల పోరాట సంఘం (కే.హెచ్.పి.ఎస్) రాష్ట్ర కమిటీ పలు డిమాండ్లు ముందుకు తెచ్చింది. సామాజిక--పర్యావరణ ప్రభావ అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక విడుదల చేసేంత వరకు ప్రాజెక్టును నిలిపివేయాలని, పరిశ్రమల కాలుష్యాన్ని వెంటనే అరికట్టాలని, జి.ఓ. 16ను రద్దు చేసి 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసింది. అలాగే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, బాధితులకు అదే ప్రాంతంలో గృహాలు, వ్యాపార సముదాయాలు, విద్యా--వైద్య సదుపాయాలు కల్పించాలని, ఉపాధి కోల్పోయిన వారికి ఉద్యోగాలు, జీవన భృతి ఇవ్వాలని కోరింది. మూసీని శుద్ధి చేయాలనే లక్ష్యం అందరికీ సమ్మతమైనదే అయినప్పటికీ, ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, న్యాయమైన పునరావాసం లేకుండా ప్రాజెక్టు అమలు చేయడం సరైంది కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల అనుమతి, చట్టపరమైన హామీలతోనే మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పౌర సమాజం కోరుతోంది.

## మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుపై వివాదం: ప్రజల అనుమతి లేకుండా చర్యలు ఆపాలని డిమాండ్



**హైద్రాబాద్, జనవరి 25 (జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ నగరానికి జీవనాడిగా పేరుగాంచిన మూసి రివర్ పునరుజ్జీవన ప్రాజెక్టు అమలుపై వివాదం ముదురుతోంది. సమగ్ర ప్రణాళిక, సామాజిక--పర్యావరణ ప్రభావ అధ్యయనాలు లేకుండానే ప్రభుత్వం చర్యలు చేపడుతోందని స్థానిక ప్రజలు, పర్యావరణవేత్తలు, ప్రజాస్వామిక వాదులు ఆరోపిస్తున్నారు. గత అనేక దశాబ్దాలుగా మూసీని శుభ్రపరచాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం పునరుజ్జీవన పేరుతో నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని బలవంతంగా తరలించే ప్రయత్నం చేస్తోందని వారు అంటున్నారు. ఇప్పటికే 'హైడ్రా' చర్యల ద్వారా వందలాది ఇళ్లు కూల్చివేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మిగతా కుటుంబాల జీవనోపాధి, గృహ హక్కులు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని బాధితులు చెబుతున్నారు. జనవరి 16న జి.ఓ. నెంబర్ 16 జారీ చేసి, 19న ఆసియా అభివృద్ధి బ్యాంక్ ప్రతినిధులకు గండిపేట నుంచి బాపూఘాట్ వరకు సుమారు 9 కిలోమీటర్ల పరిధిని పరిశీలించేందుకు అనుమతి ఇచ్చినట్లు సమాచారం. మొదటి దశ పనుల కోసం సుమారు రూ.4,100 కోట్ల రుణం పొందే యత్నం జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. అయితే ప్రాజెక్టుకు సంబంధించిన సామాజిక, పర్యావరణ ప్రభావ అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రజలకు వెల్లడించలేదని ఆందోళనకారులు పేర్కొంటున్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వకుండా, కేవలం ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్ (టీడీఆర్) సర్టిఫికెట్లు ఇచ్చి ప్రజలను వెళ్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. మూసీ పునరుజ్జీవన పేరుతో నది ఇరువైపుల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే యత్నం జరుగుతోందన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ చర్యలను ఖండిస్తూ కార్మిక్ హక్కుల పోరాట సంఘం (కే.హెచ్.పి.ఎస్) రాష్ట్ర కమిటీ పలు డిమాండ్లు ముందుకు తెచ్చింది. సామాజిక--పర్యావరణ ప్రభావ అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక విడుదల చేసేంత వరకు ప్రాజెక్టును నిలిపివేయాలని, పరిశ్రమల కాలుష్యాన్ని వెంటనే అరికట్టాలని, జి.ఓ. 16ను రద్దు చేసి 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేసింది. అలాగే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి, బాధితులకు అదే ప్రాంతంలో గృహాలు, వ్యాపార సముదాయాలు, విద్యా--వైద్య సదుపాయాలు కల్పించాలని, ఉపాధి కోల్పోయిన వారికి ఉద్యోగాలు, జీవన భృతి ఇవ్వాలని కోరింది. మూసీని శుద్ధి చేయాలనే లక్ష్యం అందరికీ సమ్మతమైనదే అయినప్పటికీ, ప్రజల భాగస్వామ్యం, పారదర్శకత, న్యాయమైన పునరావాసం లేకుండా ప్రాజెక్టు అమలు చేయడం సరైంది కాదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల అనుమతి, చట్టపరమైన హామీలతోనే మూసీ పునరుజ్జీవన కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పౌర సమాజం కోరుతోంది.

## రాష్ట్ర స్థాయి సిడబ్ల్యూఎస్ఎన్ క్రీడల్లో హనుమకొండ విద్యార్థుల సత్తా

**హన్మకొండ, 19 ఫిబ్రవరి 2026(జై భీమ్ న్యూస్)**

సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సిడబ్ల్యూఎస్ఎన్ (చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్) క్రీడా పోటీలలో హనుమకొండ జిల్లా దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జయకేతనం ఎగురవేశారు. ఈ పోటీలలో జిల్లా విద్యార్థులు మొత్తం 2 బంగారు పతకాలు, 12 వెండి పతకాలు, 3 కాంస్య పతకాలు సాధించి జిల్లాకు గౌరవం తీసుకొచ్చారు. రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొన్న విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకున్నారు. విజేతలను జిల్లా విద్యాశాఖాధికారి గిరిరాజ్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, పట్టుదల ప్రశంసనీయమని పేర్కొంటూ భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రోత్సాహం అందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ సుమాదేవి మరియు ఇతర సెక్టోరల్ అధికారులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల విజయంతో జిల్లా వ్యాప్తంగా ఆనంద వాతావరణం నెలకొంది.



# టీటీడీ నెయ్యి టెండర్లపై వైసీపీ ఆరోపణలు..

**తీవ్రంగా ఖండించిన టీటీడీ, హెరిటేజ్**
**టీటీడీ నెయ్యి టెండర్లపై వైసీపీ అవినీతి ఆరోపణలు**
**ఆరోపణలను తీవ్రంగా ఖండించిన టీటీడీ, హెరిటేజ్ ఫుడ్స్**
**తప్పుడు ఆరోపణలపై బొత్సకు లీగల్ నోటీసు పంపిన హెరిటేజ్**
**నెయ్యి సరఫరాలో నందిని సంస్థకే అతిపెద్ద వాటా అని టీటీడీ వెల్లడి**
**నాణ్యత పెంచేందుకే సేకరణలో కొత్త సంస్కరణలు తెచ్చామన్న టీటీడీ**

**తిరుమల, జై భీమ్ న్యూస్**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం సేకరించే నెయ్యి టెండర్ల విషయంలో అవకతవకలు జరిగాయంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలు తీవ్ర దుమారాన్ని రేపాయి. హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధించిన ఇందాపూర్ డెయిరీకి అధిక ధరలకు కాంట్రాక్టులు కట్టబెట్టారని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఈ ఆరోపణలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ), హెరిటేజ్ ఫుడ్స్ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. తప్పుడు ఆరోపణలు చేశారంటూ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ ఫుడ్స్ లీగల్ నోటీసు జారీ చేసింది. ఈ వివాదంపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ, నెయ్యి సేకరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని స్పష్టం చేశారు. 2024 తర్వాత భక్తుల నుంచి వచ్చిన సూచనల మేరకు నెయ్యి నాణ్యతను పెంచేందుకు పలు సంస్కరణలు చేపట్టామని తెలిపారు. గతంలో 1500 కిలోమీటర్ల దూరం నుంచి నెయ్యి సేకరించేవారని, నాణ్యతను దృష్టిలో ఉంచుకుని ఆ పరిధిని 800 కిలోమీటర్లకు తగ్గించామని వివరించారు. ట్యాంకర్లకు జీపీఎస్ లాకింగ్ వ్యవస్థ, వీ=ా స్కోర్‌బోర్డు వంటి కఠినమైన నాణ్యతా ప్రమాణాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి గాను 65 లక్షల కిలోల నెయ్యి కోసం ఏడు దశల్లో టెండర్లు పిలిచామని, ఇందులో కర్ణాటక మిల్క్ ఫెడరేషన్‌కు చెందిన 'నందిని' సంస్థకే నాలుగు టెండర్లు దక్కాయని బీఆర్ నాయుడు తెలిపారు. మొత్తం సరఫరాలో సుమారు 62% వాటాతో (40 లక్షల కిలోలు) నందిని సంస్థే అతిపెద్ద సరఫరాదారుగా ఉందని వెల్లడించారు. ఇందాపూర్ డెయిరీ ఏడు టెండర్లలో కేవలం రెండింటిలో మాత్రమే అర్హత సాధించిందని, 10 లక్షల కిలోల నెయ్యి మాత్రమే సరఫరా చేసిందని వివరించారు. మరోవైపు, ఇందాపూర్ డెయిరీతో తమకు ఎలాంటి యాజమాన్య సంబంధాలు లేవని హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇందాపూర్ డెయిరీ నుంచి చీజ్, పన్నీర్ వంటి ఇతర పాల ఉత్పత్తులను కాంట్రాక్ట్ పద్ధతిలో తయారు చేయించుకుంటున్నప్పటికీ, టీటీడీకి నెయ్యి సరఫరా విషయంలో ఆ సంస్థతో తమకు ఎలాంటి ఒప్పందం లేదని తేల్చి చెప్పింది. తమ సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా నిరాధార ఆరోపణలు చేసిన బొత్స సత్యనారాయణ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెరిటేజ్ తన లీగల్ నోటీసులో పేర్కొంది. నెయ్యి ధరలు పెరగడంపై కూడా టీటీడీ వివరణ ఇచ్చింది. ప్రస్తుతం పాల ధర రూ.42కు పెరిగిందని, పాల ధరలకు అనుగుణంగానే జాతీయ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (డీఅఅదీ) నిపుణుల మార్గదర్శకాలతో నెయ్యి సేకరణ ధరలను నిర్ణయించామని టీటీడీ తెలిపింది. ఒకవైపు టీటీడీ తాము పారదర్శకంగా, నాణ్యతకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతుండగా, మరోవైపు హెరిటేజ్ న్యాయపరమైన చర్యలకు దిగడంతో ఈ వివాదం రాజకీయంగా మరింత వేడెక్కింది.



# కర్నూలు క్లస్టర్ వర్సిటీని పూర్తి చేస్తాం

**గౌరు చరితారెడ్డి ప్రశ్నకు లోకేశ్ సమాధానం**
**అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయాలని కోరిన పాణ్యం ఎమ్మెల్యే**
**క్లస్టర్ యూనివర్సిటీకి రూ.139 కోట్లు మంజూరు కాగా రూ.55 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి వెల్లడి**
**వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేస్తామన్న మంత్రి నారా లోకేశ్**



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీకి సంబంధించి రూ.139 కోట్లు మంజూరు కాగా, అందులో 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు ఇప్పటికే ఖర్చు చేశామని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బ్యాలెన్స్ పనులు వచ్చే విద్యా సంవత్సరంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శాసనసభలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, క్లస్టర్ యూనివర్సిటీలో పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.74.5 కోట్లు అవసరమని తెలిపారు. ఏ కార్యక్రమం చేసినా క్లస్టర్ బేస్ అప్రోచ్ తో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. ఇందుకోసం వర్టికల్ - హారిజంటల్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉందని అన్నారు. అవసరమైన ఎకో సిస్టమ్ ను అక్కడ క్రియేట్ చేయాల్సి ఉందని వెల్లడించారు. కర్నూలు పార్లమెంటు పరిధిలో కూటమి ప్రభుత్వం వచ్చాక పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా స్పెషలైజేషన్ పై దృష్టి సారించడానికి కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలులో సిల్వర్ జూబ్లీ, కేవీఆర్ ఉమెన్స్ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలను ఒకే గూటి కిందకు తెచ్చి క్లస్టర్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రి చొరవ చూపి 'రూసా' పథకం కింద రూ.55 కోట్లు మంజూరు చేయించి, పనులు చేపట్టారని తెలిపారు. భవనాల నిర్మాణం చేపట్టి ఎంఎస్ వైరాలజీ, కెమికల్ టెక్నాలజీ, ఎంసీఏ వంటి కోర్సులు ప్రారంభించేందుకు జగన్నాథగట్టు పక్కన 50 ఎకరాల్లో క్లస్టర్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం క్లస్టర్ యూనివర్సిటీని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 కోట్ల పెండింగ్ బిల్లులను కూడా మంజూరు చేసిందని తెలిపారు. అయితే కాంట్రాక్టర్ ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాంట్రాక్టర్ సెక్యూరిటీని కూడా తొలగించడంతో అక్కడి భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని వాపోయారు. తక్షణమే అసంపూర్తిగా ఉన్న భవనాలు పూర్తి చేసి, కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే చరితారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# త్వరలో మరో డీఎస్సీ ప్రకటిస్తాం

**శాసన సభలో శుభవార్త చెప్పిన నారా లోకేశ్**
**సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై చర్చిస్తామన్న మంత్రి**
**తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటకలతో పోలిస్తే మన వద్ద వేతనాలు అధికంగా ఉన్నాయన్న మంత్రి**
**సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామన్న నారా లోకేశ్**



**విజయవాడ, జై భీమ్ న్యూస్**

త్వరలో డీఎస్సీని ప్రకటిస్తామని, అలాగే సమగ్రశిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల వేతనాల పెంపుదలపై బోర్డు సమావేశంలో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసన సభలో ఎమ్మెల్యేలు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. సమగ్రశిక్ష ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి జీతాల పెంపుదలపై వచ్చే ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు సమావేశంలో చర్చిస్తామని, కేంద్రంతోను కూడా సంప్రదిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడకుదిటి ఈశ్వరరావు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, సమగ్రశిక్షలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, డీటీపీ ఆపరేటర్ల జీతాలు దక్షిణ భారతంలోని తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటకలతో పోలిస్తే ఏపీలోనే అత్యధికంగా ఉన్నాయని అన్నారు. గతంలో 3 నెలలకోసారి జీతాలు ఇవ్వగా, ప్రస్తుతం ప్రతినెలా ఒకటో తేదీన వారికి జీతాలు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సమగ్ర శిక్ష అనేది సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ అని, ఇందులో 60 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వెల్లడించారు. అందువల్ల ఏ నిర్ణయం తీసుకున్నా కేంద్రప్రభుత్వ ఆమోదంతోనే తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో సీజనల్ హాస్టళ్లు పెంచాలన్న ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి చేసిన విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, కర్నూలు జిల్లాలో అవసరమైన మేర నూటికి నూరు శాతం సీజనల్ హాస్టళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఆలూరు, ఆదోని, మంత్రాలయంలో పర్యటించినపుడు ఆ ప్రాంతం ఎంత వెనుకబడి ఉందో ప్రత్యక్షంగా చూశానని అన్నారు. నంద్యాల, కర్నూలు పార్లమెంటు నడుమ ఎంతో వ్యత్యాసం కనిపించిందని తెలిపారు. నిన్న జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో కర్నూలు పార్లమెంటు పరిధిలో వస్తున్న పరిశ్రమలకు అదనపు ఇన్సెంటివ్స్ ము కూడా ప్రజాప్రభుత్వం ఆమోదించిందని వెల్లడించారు. ఆ ప్రాంతంలో పెద్దఎత్తున పెట్టుబడులు తెచ్చే లక్ష్యంతో తాము పనిచేస్తున్నామని అన్నారు. గత ఏడాది జరిగిన డీఎస్సీలో కూడా కర్నూలు జిల్లాకు ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ టీచర్ - స్టూడెంట్ రేషియో అక్కడ తక్కువగా ఉందని అన్నారు. త్వరలో మరో డీఎస్సీ ప్రకటించబోతున్నామని శుభవార్త చెప్పారు. అందులో కర్నూలు పార్లమెంటుపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని, ఆ ప్రాంతంలో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మంత్రి లోకేశ్ చెప్పారు.

# హిందూపురంలో బాలకృష్ణ పర్యటన.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం


**లేపాక్షి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన బాలకృష్ణ**
**మానేపల్లి నుంచి గౌరిగానిపల్లి వరకు బీటీ రోడ్డు పనులకు భూమిపూజ**
**రూ.2.60 కోట్ల వ్యయంతో ఈ రహదారి నిర్మాణం**
**పులమతి చెరువులో హంద్రీనీవా జలాలకు జలహారతి ఇచ్చిన ఎమ్మెల్యే**

**శ్రీ సత్యసాయి జిల్లా, జై భీమ్ న్యూస్**

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తన నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గురువారం లేపాక్షి మండలంలో పర్యటించిన ఆయన, రెండు కీలకమైన బీటీ రహదారుల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ అభివృద్ధి పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే, మండలంలోని మానేపల్లి నుంచి గౌరిగానిపల్లి వరకు రూ.2.60 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి నిర్మాణ పనులను బాలకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఈ రహదారి పూర్తయితే స్థానిక గ్రామస్తులకు రవాణా కష్టాలు తీరుతాయని తెలిపారు. అనంతరం ఆయన పులమతి చెరువు వద్దకు చేరుకుని, హంద్రీనీవా జలాలకు ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. ఇదే పర్యటనలో భాగంగా కొత్తపల్లి నుంచి నాగేపల్లి వరకు నిర్మించనున్న మరో రహదారి పనులకు కూడా బాలకృష్ణ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లాలో రవాణా, సాగునీటి రంగాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా బాలకృష్ణ స్పష్టం చేశారు.

# దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలు

**8 మంది ఇంజనీర్ల సస్పెన్షన్**



**హైద్రాబాద్, ఫిబ్రవరి 19 (జై భీమ్ న్యూస్)**

దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతో తెలంగాణ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగింది. విజిలెన్స్ విచారణలో ఆరోపణలు నిజమని తేలడంతో మొత్తం 8 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా 150కు పైగా ఫిర్యాదులు అందినట్లు సమాచారం. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి పలు ఆధారాలు సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత అధికారుల పాత్రను నిర్ధారించారు. విచారణలో భాగంగా ఇంజినీర్లు ఫోన్‌పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు స్వీకరించినట్లు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడం, ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడం వంటి సేవల కోసం లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ లావాదేవీల ఆధారంగా సాంకేతిక పరిశీలన జరిపి తగిన ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు (ఏడిఈ), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈ), సబ్ ఇంజినీర్లు ఉన్నారు. వీరిపై శాఖాపరమైన మరింత విచారణ కూడా కొనసాగనుంది. అవినీతి విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభిస్తోందని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించే శాఖల్లో అవినీతి సహించబోమని హెచ్చరించారు. ఎవరైనా ఉద్యోగులు లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# వైసీపీ నేత బొత్సకు హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసులు

**హెరిటేజ్ సంస్థపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ వైసీపీ ఎమ్మెల్సీ బొత్సకు లీగల్ నోటీసులు**
**సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని నోటీసులో ఆరోపణ**
**ఇందాపూర్ డెయిరీతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన హెరిటేజ్**
**తక్షణమే క్షమాపణ చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్**
**లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

వైసీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ లీగల్ నోటీసులు జారీ చేసింది. తమ సంస్థపై నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేసి ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపిస్తూ హెరిటేజ్ తరఫున న్యాయవాది మల్లికార్జునరావు ఈ నోటీసులు పంపారు. బొత్స చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకుని, తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ నోటీసులో హెచ్చరించారు. హెరిటేజ్ సంస్థపై బొత్స సత్యనారాయణ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్రలో భాగమేనని నోటీసులో పేర్కొన్నారు. ముఖ్యంగా, తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేని ఇందాపూర్ డెయిరీ పేరును ప్రస్తావిస్తూ, ఆ డెయిరీ ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా చేశారని ఆరోపించడం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థ 22 కంపెనీలతో సిండికేట్ ఏర్పాటు చేసిందంటూ చేసిన ఆరోపణల్లోనూ ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ ఫుడ్స్ ఎన్నో ఏళ్లుగా చట్టబద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని, ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు, గుర్తింపు పొందిందని నోటీసులో వివరించారు. ప్రీమియం బ్రాండ్‌గా ప్రజల్లో నమ్మకాన్ని చూరగొన్న తమ సంస్థపై ఇలాంటి నిరాధార వ్యాఖ్యలు చేయడం ద్వారా ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. భారతీయ న్యాయ సంహిత (దీయీ) 356 ప్రకారం పరువు నష్టం కలిగించినందుకు సమాధానం చెప్పాలని బొత్సను డిమాండ్ చేశారు. చేసిన ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తప్పవని హెరిటేజ్ సంస్థ స్పష్టం చేసింది.

## హైదరాబాద్‌లో కీలక సూత్రధారి అరెస్ట్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రూ.13,000 కోట్ల విలువైన ఆన్‌లైన్ గేమింగ్ స్కామ్‌లో హైదరాబాద్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు కీలక పురోగతి సాధించారు. ఈ భారీ మోసంలో ప్రధాన సూత్రధారులలో ఒకరైన పంకజ్ కుమార్‌ను అరెస్ట్ చేశారు. అద్వమ్ అడ్వైజరీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్‌గా ఉన్న పంకజ్ కుమార్, ఈ స్కామ్‌లో కీలకంగా వ్యవహరించినట్టు అధికారులు గుర్తించారు. చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లకు అండగా నిలుస్తూ, వాటి కార్యకలాపాలకు సహకరించడమే లక్ష్యంగా ఈ సిండికేట్ పనిచేసింది. ఇందులో భాగంగా, పంకజ్ కుమార్ నకిలీ కేవైసీ పత్రాలను సృష్టించడంలో కీలక పాత్ర పోషించారు. డొల్ల కంపెనీలు (షెల్ ఎంటిటీలు), నకిలీ వ్యాపారుల పేరిట మోసపూరిత కేవైసీలను తయారు చేసి, వాటి ద్వారా ఆర్‌బీఐ నియంత్రణలో ఉండే పేమెంట్ గేట్‌వేలు, బ్యాంకుల నుంచి పేమెంట్ అగ్రిగేటర్ సేవలను పొందినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నకిలీ కేవైసీల ద్వారా గేమింగ్ వెబ్‌సైట్లు తమ అక్రమ లావాదేవీలను చట్టబద్ధమైనవిగా చిత్రీకరించే ప్రయత్నం చేశాయి. ఫిన్‌టెక్ కంపెనీల సహాయంతో ఈ వ్యవస్థీకృత ముఠా భారీ ఎత్తున మోసాలకు పాల్పడినట్టు జీఎస్టీ అధికారులు తెలిపారు. ఈ కేసులో పంకజ్ కుమార్ అరెస్ట్ అత్యంత కీలకమని, దర్యాప్తును మరింత లోతుగా కొనసాగిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

**రాబోయే బడ్జెట్‌లో హామీల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్**
**ఆరు గ్యారెంటీలు సహా 95 శాతం హామీలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శ**
**నిధులు కేటాయించకపోతే ప్రజలతో కలిసి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరిక**
**గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించాలన్న బీఆర్ఎస్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న తరుణంలో, ఇచ్చిన హామీల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనైనా చిత్తశుద్ధి చూపాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ తన లేఖలో విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 95 శాతం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. గత రెండు బడ్జెట్లలోనూ హామీల అమలుకు అవసరమైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో 2026–27 బడ్జెట్‌లో అయినా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ఇచ్చిన హామీల మేరకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓపిక నశిస్తోందని, వారిని ఇకపై వేచి చూసేలా చేయవద్దని సూచించారు. కేవలం గ్యారెంటీలే కాకుండా, ఎన్నికలకు ముందు వివిధ డిక్లరేషన్ల రూపంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. గత రెండేళ్లుగా ఆయా వర్గాలకు చెల్లించాల్సిన నిధులు, బకాయిలను ఈ బడ్జెట్‌లో చేర్చి వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. ఒకవేళ ఈ బడ్జెట్‌లో కూడా హామీల అమలుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా 'మోసకారి కాంగ్రెస్'ను ప్రజల పక్షాన ఎక్కడికక్కడ నిలదీస్తాం అని కేటీఆర్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ సమాజం ఇంకెంతమాత్రం ఓపికపట్టే స్థితిలో లేదని, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని తన లేఖలో స్పష్టం చేశారు.

## కవిత 'బీఆర్ఎస్' అనబోయి 'బీజేపీ' అన్నట్లుగా ఉంది: తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు

**కవిత పార్టీని స్థాపిస్తే భూస్థాపితమయ్యేది బీఆర్ఎస్ అన్న రామచందర్ రావు**
**కవిత ఏ పార్టీ నుంచి ఓడిపోయారు, ఎవరి చేతిలో ఓడిపోయారో గుర్తుంచుకోవాలని వ్యాఖ్య**
**కవిత పార్టీ స్థాపిస్తే తమకు ఏమీ కాదన్న రామచందర్ రావు**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

మే నెల మొదటి వారంలో తమ పార్టీని ప్రకటిస్తామని తెలిపిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. తెలంగాణలో బీజేపీ భూస్థాపితం అవుతుందని చేసిన వ్యాఖ్యలపై ఆయన విమర్శలు గుప్పించారు. కవిత 'బీఆర్ఎస్' అనబోయి 'బీజేపీ' అన్నట్లుగా ఉంది ఆయన వ్యాఖ్యానించారు. ఆమె పొరపాటున తమ పార్టీ పేరును పేర్కొన్నట్లుగా ఉందని అన్నారు. కవిత పార్టీని స్థాపిస్తే భూస్థాపితం అయ్యేది బీఆర్ఎస్ తప్ప తమ పార్టీ కాదని ఆయన అన్నారు. గత లోక్ సభ ఎన్నికల్లో కవిత ఏ పార్టీ నుంచి ఓడిపోయారు, ఎవరి చేతిలో ఓడిపోయారో ఒకసారి గుర్తుతెచ్చుకోవాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్ల శాతం పెరిగిందని రామచందర్ రావు అన్నారు. కాగా, ఈరోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శివాజీ దేశం కోసం, ధర్మం కోసం మొఘలులతో పోరాడారని అన్నారు. ఆయన తన హయాంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని అన్నారు.

## హైదరాబాద్ పాతబస్తీలో ట్రాఫిక్ ఆంక్షలు..

**వాహనదారులకు సూచనలు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా పాతబస్తీ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నేడు నిర్వహించే శోభాయాత్ర నేపథ్యంలో సాధారణ వాహనాల రాకపోకలను పలు మార్గాల్లో మళ్లించారు. ఈ ఆంక్షలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని నగర పోలీసులు సూచించారు. శోభాయాత్ర సాఫీగా సాగేందుకు, ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ఈ చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా పురానాపూల్, బహదూర్‌పురా, మదీనా, సిటీ కాలేజీ, జియాగూడ తదితర ప్రాంతాల్లో ఈ మళ్లింపులు ఉంటాయి. శంషాబాద్, అత్తాపూర్ నుంచి పురానాపూల్ వైపు వచ్చే ఆర్టీసీ బస్సులను అరాంఘర్ వద్ద చంద్రాయణగుట్ట వైపు మళ్లిస్తారు. అరాంఘర్ నుంచి బహదూర్‌పురా వైపు వచ్చే వాహనాలను కిషన్ బాగ్, కామటిపురా మీదుగా పంపిస్తారు. అదేవిధంగా మదీనా నుంచి బహదూర్‌పురా వెళ్లే వాహనాలను గుడ్‌విల్ కేఫ్ వద్ద పార్థీవాడ వైపు, సిటీ కాలేజీ నుంచి పురానాపూల్ వెళ్లే ట్రాఫిక్‌ను ఎంజే బ్రిడ్జ్ వైపు మళ్లిస్తున్నారు. జియాగూడ నుంచి వచ్చే వాహనాలను పురానాపూల్ ఎక్స్ రోడ్ వద్ద జుమెరాత్ బజార్ వైపు పంపిస్తారు. యాత్ర ప్రశాంతంగా జరిగేందుకు ప్రధాన కూడళ్లలో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. డ్రోన్ కెమెరాల ద్వారా యాత్రను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కట్టుకథ దొంగతనం

**అసలు నిందితుడే ఫిర్యాదుదారుడే**
**రూ.12 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం**


హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

హైదరాబాద్‌లోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన "ఇంట్లో దొంగతనం" కేసులో పోలీసులు సంచలన నిజాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి బంగారం, వెండి దొంగిలించారని ఫిర్యాదు చేసిన వ్యక్తే అసలు నిందితుడని దర్యాప్తులో తేలింది. ఈ కేసులో నిందితుడిని అరెస్టు చేసి సుమారు రూ.12 లక్షల విలువైన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 64/2026, సెక్షన్‌లు 305(ఖ), 238, 240, 318(1) దీచీూ కింద కేసు నమోదు చేశారు. నిందితుడిగా గుర్తించిన వ్యక్తి భాస్కర్ ప్రమోద్ ముల (32), అలేఖ్య ఎస్టేట్, చిక్కడపల్లి నివాసి. దీ.ఎవఎష్ట్ర పూర్తి చేసినప్పటికీ ప్రస్తుతం నిరుద్యోగిగా ఉన్నాడు. పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, భాస్కర్ ప్రమోద్ 2014లో దీ.ఎవఎష్ట్ర పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి మధ్యలోనే తిరిగి వచ్చాడు. అనంతరం బెంగళూరులో విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి క్రెడిట్ కార్డులు, పర్సనల్ లోన్ల ద్వారా భారీగా అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చేందుకు 2024 నుంచి తన నానమ్మతో పాటు కుటుంబ సభ్యుల బంగారాన్ని దొంగిలించి, ఎణఖీజ, ాదీ×, ముత్తూట్ ఫైనాన్స్ వంటి సంస్థల్లో తాకట్టు పెట్టి సుమారు రూ.4,60,000 నగదు పొందినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల నిందితుడి అన్నయ్య పెళ్లి ఖాయం కావడంతో, నానమ్మ బంగారాన్ని పెళ్లి అవసరాల కోసం తీసుకురావాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడంతో భాస్కర్ ప్రమోద్ భయాందోళనకు గురయ్యాడు. తన దొంగతనం బయటపడకుండా ఉండేందుకు పథకం రచించిన అతడు, ఫిబ్రవరి 9, 2026న తన పెంట్ హౌస్‌లో దొంగతనం జరిగినట్లు నకిలీ సీన్ క్రియేట్ చేసి, గుర్తుతెలియని వ్యక్తులు బంగారం, వెండి ఎత్తుకెళ్లారని పోలీసులకు తప్పుడు ఫిర్యాదు ఇచ్చాడు. ఫిర్యాదు అందుకున్న చిక్కడపల్లి పోలీసులు 360 డిగ్రీల కోణంలో దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, విచారణలోని విరుద్ధతలను గమనించిన పోలీసులు, ఫిర్యాదుదారుడే అసలు నిందితుడని తేల్చారు. విచారణలో భాగంగా, కొన్ని వెండి వస్తువులను మూసీ నాలాలో పడేసినట్లు నిందితుడు అంగీకరించాడు. ఈ కేసులో పోలీసులు స్వాధీనం చేసుకున్న సొత్తులో రెండు బంగారు ఉంగరాలు (సుమారు 3 తులాలు), ఒక వెండి ప్లేటు, రెండు వెండి గిన్నెలు, అలాగే ఎణఖీజ, ాదీ×, ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన 80 గ్రాముల బంగారానికి సంబంధించిన మూడు గోల్డ్ లోన్ మార్టిగేజ్ స్లిప్పులు ఉన్నాయి. మొత్తం స్వాధీనం చేసిన సొత్తు విలువ సుమారు రూ.12 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు. ఈ తప్పుడు కేసును ఛేదించడంలో రక్షితా కృష్ణమూర్తి, సికింద్రాబాద్ జోన్ డీసీపీ,అడిషనల్ డీసీపీ జె. నర్సయ్య,చిక్కడపల్లి ఏసీపీ ఎల్. రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఎం. మల్లేశం, ఎస్ఐ మొహమ్మద్ కరీమ్ మరియు క్రైమ్ స్టాఫ్ కీలక పాత్ర పోషించారు. తప్పుడు ఫిర్యాదులు చేసి పోలీసులను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.



# తెలంగాణ ఇంటర్ హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్

**ఈసారి ఇంటర్ పరీక్షలు రాయనున్న 9.9 లక్షల మంది విద్యార్థులు**
**ఈరోజు ఇంటర్ హాల్ టికెట్ల విడుదల**
**ఎగ్జామ్ సెంటర్లను ఈజీగా గుర్తించేందుకు క్యూఆర్ కోడ్ ముద్రణ**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఈ నెల 25వ తేదీ నుంచి తెలంగాణలో ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 9.9 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజవుతున్నట్టు ఇంటర్ బోర్డు తెలిపింది. మరోవైపు ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లను ఈరోజు విడుదల చేశారు. ఆయా కళాశాలల ఆన్ లైన్ లాగిన్లతో హాల్ టికెట్లను అందుబాటులో ఉంచినట్టు అధికారులు తెలిపారు. విద్యార్థులు తమ కళాశాలల ప్రిన్సిపాళ్లను సంప్రదించి హాల్ టికెట్లు తీసుకోవాలని అధికారులు సూచించారు. మొబైల్ ఫోన్ల ద్వారా కూడా హాల్ టికెట్లను పొందే సదుపాయాన్ని కల్పించారు. బోర్డు వద్ద విద్యార్థులు నమోదు చేసుకున్న రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు నేరుగా హాల్ టికెట్ డౌన్ లోడ్ లింక్ ను పంపిస్తున్నట్టు బోర్డు తెలిపింది. హాల్ టికెట్లలో ఏమైనా తప్పులు ఉన్నట్టు గుర్తిస్తే... వెంటనే ప్రిన్సిపాళ్ల ద్వారా బోర్డు దృష్టికి తీసుకొచ్చి, తప్పులను సరిదిద్దుకోవాలని చెప్పారు. మరోవైపు ఈసారి హాల్ టికెట్లపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను ముద్రించారు. దీన్ని స్కాన్ చేయడం ద్వారా ఎగ్జామ్ సెంటర్ ఎక్కడ ఉందో సులభంగా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

# ఈ నెల 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు, 28న బడ్జెట్

**23వ తేదీన మంత్రివర్గ సమావేశం**
**10 నుంచి 15 రోజుల పాటు బడ్జెట్ సమావేశాలు**
**మొదటి రోజు గవర్నర్ ప్రసంగం**



హైదరాబాద్, జై భీమ్ న్యూస్

త్వరలో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 28వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 23వ తేదీన మంత్రివర్గ సమావేశం అనంతరం బడ్జెట్ సమావేశాల తేదీని ప్రకటించనున్నారు. పది నుంచి పదిహేను రోజుల పాటు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా మంత్రులు, అధికారులతో సమావేశమై ప్రతిపాదనలను స్వీకరించారు.

## 20 ఏళ్లుగా పార్టీని పీడిస్తున్న కోవర్టులంతా వెళ్లిపోండి: ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్ కార్పొరేషన్ ను కోల్పోయిన బీజేపీ**
**28 స్థానాల్లో గెలిచినా దక్కని అధికారం**
**ఎంఐఎం, బీఆర్ఎస్ అండతో మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం**

నిజామాబాద్, జై భీమ్ న్యూస్



బీజేపీలో ఉంటూ 20 ఏళ్లుగా పార్టీని పీడిస్తున్న కోవర్టులు వెళ్లిపోవాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తర తెలంగాణలో బీజేపీ బాగా బలపడిందని, దక్షిణ తెలంగాణలో మరింత బలోపేతం కావాల్సి ఉందని అన్నారు. బీజేపీ భూస్థాపితం అవుతుందన్న కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అర్వింద్ కొట్టిపారేశారు. "ఎవరి వల్ల ఎవరు భూస్థాపితం అయ్యారో మీకు తెలియదా?" అని కవితను ప్రశ్నించారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ కు బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని, కేసులు ఉన్నందువల్లే అండగా నిలిచిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో నిజామాబాద్‌లో బీజేపీ ఓటమి పాలైంది. ఎంఐఎంతో కలిసి మేయర్ పీఠాన్ని కాంగ్రెస్ దక్కించుకుంది. కాంగ్రెస్ 17 స్థానాల్లో గెలిచి, ఎంఐఎం (14 డివిజన్లు), ఇద్దరు ఎక్స్‌అఫీషియో సభ్యులు, మరో బీఆర్ఎస్ అభ్యర్థి మద్దతుతో సంఖ్యా బలాన్ని 34కి చేర్చుకుంది. బీజేపీ 28 స్థానాల్లో విజయం సాధించినా మేయర్ పీఠం దక్కలేదు.

## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం... సజ్జనార్ నుంచి మరో అలర్ట్

**సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగులను వాడుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు**
**ప్రభుత్వ, బ్యాంకింగ్ వెబ్‌సైట్లను పోలిన నకిలీ సైట్లతో వినియోగదారులకు వల**
**వివరాలు నమోదు చేస్తే ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిక**
**యూఆర్ఎల్ సరిచూసుకోవాలని, స్పాన్సర్డ్ లింకులపై అప్రమత్తంగా ఉండాలని సూచన**
**మోసపోతే వెంటనే 1930కి కాల్ చేయాలని ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

సాంకేతికత పెరిగాక ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ వంటి సెర్చ్ ఇంజిన్లను ఆశ్రయించడం సాధారణమైంది. అయితే, మనకున్న ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఫలితాల్లో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. సైబర్ మోసగాళ్లు ఇప్పుడు 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈవో) అనే అధునాతన టెక్నిక్‌ను, పెయిడ్ ప్రకటనలను వాడుకుంటున్నారు. బ్యాంకులు, ప్రభుత్వ పోర్టల్స్, ప్రముఖ ఈ–కామర్స్ సంస్థల పేర్లతో అచ్చుగుద్దినట్టు ఉండే నకిలీ 'ఫిషింగ్' వెబ్‌సైట్లను సృష్టిస్తున్నారు. వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్లు, ప్రభుత్వ పథకాలు లేదా ఇతర సేవల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ సైట్లు సెర్చ్ ఫలితాల్లో టాప్‌లో కనిపించేలా చేస్తున్నారు. వీటిపై 'హజూశీఅంశీతీవస' లేదా 'ూాఎ' అని చిన్న అక్షరాలతో ఉంటుంది. వాటిని గమనించకుండా నిజమైన వెబ్‌సైట్ అని భ్రమపడి క్లిక్ చేయగానే మోసం మొదలవుతుంది. వెబ్‌సైట్ ఓపెన్ అయిన వెంటనే వ్యక్తిగత వివరాలు, లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌లు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, సీవీవీ, ఓటీపీ వంటి అత్యంత సున్నితమైన సమాచారాన్ని నమోదు చేయమని కోరతారు. ఆ వివరాలు వారికి చిక్కగానే క్షణాల్లో మీ బ్యాంకు ఖాతాను ఖాళీ చేస్తారు. కేవలం ఆర్థికంగా నష్టపరచడమే కాకుండా, మీ గుర్తింపు పత్రాలను దొంగిలించి 'ఐడెంటిటీ థెఫ్ట్'కు పాల్పడే ప్రమాదం కూడా ఉంది. అంటే మీ పేరు మీద రుణాలు తీసుకోవడం లేదా ఇతర నేరాలకు పాల్పడటం వంటివి చేయవచ్చు. ఈ తరహా మోసాల బారిన పడకుండా ఉండేందుకు పోలీసులు కొన్ని కీలక సూచనలు జారీ చేశారు. ఏదైనా వెబ్‌సైట్‌ను సందర్శించే ముందు దాని చిరునామా (ఖ=ా)ను క్షుణ్ణంగా పరిశీలించాలి. అసలు వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు, నకిలీ వెబ్‌సైట్ స్పెల్లింగ్‌కు చిన్న తేడాలుంటాయి. వీలైనంత వరకు సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కన్నా, మీకు తెలిసిన అధికారిక వెబ్‌సైట్ చిరునామాను నేరుగా బ్రౌజర్ అడ్రస్ బార్‌లో టైప్ చేసి ఓపెన్ చేయడమే సురక్షితం. సెర్చ్ ఫలితాల్లో 'హజూశీఅంశీతీవస' లేదా 'ూాఎ' అని కనిపించే లింకులపై క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కి కాల్ చేయాలి లేదా ఞఎఎవతీ–ఞతీఱఎవ.స్త్రశీఙ.ఱఅ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. ఆన్‌లైన్ ప్రపంచంలో మన అప్రమత్తతే మనకు రక్షణ కవచమని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# నమ్మకం లేకపోతే ఏ బంధం నిలవదు..!

వివాహ జీవితం సుఖంగా సాగాలంటే ప్రేమ, గౌరవం, నమ్మకం, క్షమ, సానుభూతి వంటి విలువలతో నిండిన అనుబంధం కావాలి. ఇందుకు సద్గురు ఇచ్చిన మార్గదర్శకాలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ విలువలు జీవిత భాగస్వాముల మధ్య బంధాన్ని బలపరచడమే కాకుండా.. జీవితాన్ని సంతోషంగా జీవించడానికి ఉపయోగపడతాయి. వివాహం అనేది కేవలం ఒక సంప్రదాయ సంబంధం కాదు. సద్గురు ఏం చెబుతున్నారో తెలుసా..? వివాహం అనేది మన జీవితంలో మనకు తోడుగా ఉండే వ్యక్తిని ఎంచుకోవడమే. శారీరక, భావోద్వేగ, మానసిక, ఆర్థిక, సామాజిక అవసరాలను పూరించగల వ్యక్తి జీవిత భాగస్వామిగా ఉండాలి. ఈ బంధం నిశ్చలంగా నిలవాలంటే దానికి శ్రద్ధ అవసరం. ఏ బంధమైనా రోజురోజుకూ మారుతూ ఉంటుంది. మనం నిర్లక్ష్యం చేస్తే దూరమవుతుంది. కాబట్టి మన జీవిత భాగస్వామితో అనుబంధాన్ని ప్రేమగా, శ్రద్ధగా చూసుకోవాలి. ఒక మంచి వివాహ బంధానికి ముఖ్యమైన అంశం సంభాషణ. మనసులో ఉన్న విషయాలను బహిరంగంగా చెప్పుకోవడం ద్వారా భావోద్వేగాలు సమతుల్యతలో ఉంటాయి. ఇది ఇద్దరినీ దగ్గర చేస్తుంది. అలాగే ఒకరినొకరు గౌరవించడం కూడా ఎంతో అవసరం. వివాహం వల్ల మన వ్యక్తిత్వాన్ని కోల్పోవాల్సిన పని లేదు. ప్రతి వ్యక్తికీ తన సొంత అభిప్రాయాలు ఉంటాయి. అవి భిన్నంగా ఉన్నా.. గౌరవించాలి. ఆ గౌరవం బంధాన్ని నిలబెట్టే శక్తిగా ఉంటుంది.ఇక నమ్మకం గురించి చెప్పాలంటే.. అది లేకుండా ఎలాంటి సంబంధం నిలవదు. భర్తా భార్యల మధ్య పరస్పర నమ్మకం పెరిగేలా మాట్లాడుకోవాలి. ఒకరి నమ్మకాన్ని మరొకరు దెబ్బతీయకుండా జాగ్రత్త పడాలి. నమ్మకమే బంధాన్ని బలంగా ఉంచుతుంది. వివాహం అనగా ఒకరి ప్రపంచంలో మరొకరిని కలిపేసుకోవడం కాదు. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఎదిగే అవకాశం ఉండాలి. కొన్ని విషయాల్లో స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా బంధం మరింత ఆరోగ్యంగా మారుతుంది. మానవ సంబంధాల్లో మనుషుల మధ్య అంచనాలు, అబద్ధాలు, అపార్థాలు సాధారణం. అప్పుడు క్షమించగలగడం ఎంతో అవసరం. చిన్నచిన్న సమస్యల్ని పట్టుకొని బంధాన్ని బలహీనంగా మార్చుకోవద్దు. వ్యక్తిగత లక్షణాలను అంగీకరించగలగడం ద్వారా మన



హృదయంలో దయ, ప్రేమ పెరుగుతుంది. మన భాగస్వామిలో ఉన్న అసంపూర్ణతలను అంగీకరించగలగడం ద్వారా జీవితం మరింత సులభంగా సాగుతుంది. జీవిత భాగస్వామి చేసిన పనుల్ని బాధ్యతగా కాకుండా ప్రేమతో చూసుకోవాలి. మనకు చేయబడ్డ సహాయానికి కృతజ్ఞత చూపడం ద్వారా బంధం బలపడుతుంది. భార్యా భర్తలు ఒకే ఇంట్లో ఉన్నా.. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలు కలిసి గడపడం అవసరం. కలిసి విహారయాత్రలు, భోజనాలు, లేదా మంచి సమయాన్ని గడపడం ద్వారా ప్రేమ మరింత పెరుగుతుంది. ఈ ప్రయాణంలో నవ్వు ఎంతో కీలకమైనది. ఒకరితో ఒకరు నవ్వుతూ మాట్లాడుకోవడం వల్ల మధ్యలో ఉండే ఒత్తిడులు పోతాయి. ఈ విధంగా సాన్నిహిత్యం పెరుగుతుంది. సద్గురు చెప్పిన ఈ సూచనలు వివాహ బంధాన్ని ప్రేమతో, శాంతితో నింపడానికి చాలా ఉపయోగపడతాయి. ఈ బంధం సాధారణంగా ఉండకూడదంటే, ఇద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకునే మనసుతో, పరస్పర గౌరవంతో, క్షమించగల స్వభావంతో జీవించాలి. ఇలాంటి విలువలు ఉన్నప్పుడు మాత్రమే ఈ అనుబంధం బలంగా మారుతుంది.

## అరటి ఆకులో భోజనం దీని వెనుక అసలు కారణం ఇదే

మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. దక్షిణాది రాష్ట్రాల్లో దాదాపు ప్రతి పండగ, వేడుకలో అరటి ఆకుల్లో భోజనం చేయడం కనిపిస్తుంది. పురాతన కాలం నుంచి అరటి ఆకులను వివిధ ఆచారాలు, వేడుకలు, రోజువారీ ఆహారంలో మనోళ్లు ఉపయోగిస్తున్నారు. మన సంస్కృతి ఆరోగ్యకరమైన జీవనశైలికి చిహ్నం. అరటి ఆకులో భోజనం తినడం అమృతంతో సమానమని నమ్ముతారు. ఇందులో ఉండే అనేక పోషకాలు ఆహార రుచిని పెంచుతాయట. దీని ప్రకారం, అరటి ఆకులపై భోజనం చేసేటప్పుడు కొన్ని ఆచారాలు పాటిస్తారు. ఆకులు కడగడం నుంచి చివరికి తినడం, ఆకులు మడతపెట్టడం వరకు కొన్ని ఆచారాలు ఉన్నాయి. తినడానికి ముందు అరటి ఆకుపై నీళ్లు చల్లడం శతాబ్దాల నాటి ఆచారం. దీనికి వివిధ కారణాలు ఉన్నాయి. అరటి ఆకులు సహజంగా కీటకాలు, సూక్ష్మజీవులను కలిగి ఉంటాయి. నీటితో చల్లడం, శుభ్రపరచడం వల్ల ఆకులపై ఉన్న కీటకాలు, సూక్ష్మజీవులు చనిపోతాయి. ఆకులపై దుమ్ము, ధూళిని తొలగించి శుభ్రంగా ఉంచడానికి కూడా ఇలా చేస్తారు. అంతేకాకుండా నీటిని చల్లడం వల్ల ఆకులు గట్టిపడతాయి. ఇలా చేయడం వల్ల తినేటప్పుడు ఆకులు చిరిగిపోవడం వంటి సమస్యలు ఉండవు. అంతేకాకుండా అరటి ఆకుపై నీరు చల్లడం చాలా పవిత్రమైన కార్యమని కూడా నమ్ముతారు. అరటి ఆకులో తిన్న తర్వాత దానిని లోపలికి మడతపెడతారు. అలా చేయడం ఆహారాన్ని తయారు చేసి వడ్డించిన వారికి గౌరవం చూపించే మార్గంగా పరిగణిస్తారు. కొన్నిసార్లు ఆహార అవశేషాలు ఆకు లోపలి భాగంలో ఉంటాయి. అందువల్ల ఆకును బయటి నుండి లోపలికి మడవటం వల్ల అవి జారి పోకుండా ఉంటాయి. అలాగే ఆకును లోపలికి మడతపెట్టడం వల్ల సూర్యరశ్మి దానిలోకి ప్రవేశించకుండా నిరోధిస్తుంది. దీనివల్ల అందులోని ఆహారం చెడిపోకుండా ఉంటుంది.



# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ




అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్తంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.



# విజయ్-రష్మిక పెళ్లిపై సోషల్ మీడియాలో లీక్

**ఈ నెల 26న విజయ్, రష్మిక వివాహం అంటూ సోషల్ మీడియాలో వార్తలు**

**పెళ్లి కార్డు లీక్ అవ్వడంపై స్పందించిన విజయ్ టీమ్**

**సెలబ్రిటీల పెళ్లి తేదీ నుంచి రిసెప్షన్ వివరాల వరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం సరైన పద్ధతి కాదన్న విజయ్ టీమ్**

టాలీవుడ్‌లో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న వివాహ విషయం హాట్ టాపిక్‌గా మారింది. వీరి వివాహం ఈ నెల 26న జరుగుతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఇటీవల వారి పెళ్లి కార్డు నెట్టింట లీక్ అవ్వడం మరింత చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో విజయ్ దేవరకొండ టీమ్ అధికారికంగా స్పందించింది. సోషల్ మీడియాలో పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను షేర్ చేయడం సరైంది కాదని వారు స్పష్టం చేశారు. విజయ్, రష్మిక వివాహానికి సంబంధించి కొందరు సోషల్ మీడియాలో వివిధ పోస్టులు చేస్తున్నారు. పెళ్లి తేదీ నుంచి రిసెప్షన్ వివరాల వరకు వెల్లడిస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. వివాహ వేడుకలకు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులతో పాటు పలువురు రాజకీయ నేతలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో కార్యక్రమానికి సంబంధించిన వివరాలు బయటకు రావడం వల్ల అతిథులకు ఇబ్బందులు కలగవచ్చు. అంతేకాకుండా, వెడ్డింగ్ కార్డుపై ఉన్న కాంటాక్ట్ ఫోన్ నెంబర్‌ను కూడా సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఆందోళన కలిగిస్తోంది. పెళ్లి అనేది పూర్తిగా వ్యక్తిగత కార్యక్రమం. అలాంటి వ్యక్తిగత వేడుకలకు సంబంధించిన సమాచారం షేర్ చేసే ముందు దాని ప్రభావాన్ని ఆలోచించాలి అని విజయ్ టీమ్ పేర్కొంది. సెలబ్రిటీల జీవితాలు ఎప్పుడూ ప్రజల దృష్టిలోనే ఉంటాయి. అయితే, వ్యక్తిగత విషయాల్లో గోప్యతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా విజయ్ టీమ్ సూచించింది.

# జైళ్లలో స్మోకింగ్ జోన్లు పెట్టండి


**నటుడు రాజ్‌పాల్ యాదవ్**

**చెక్ బౌన్స్ కేసులో జైలు నుంచి విడుదలైన నటుడు రాజ్‌పాల్ యాదవ్**

**జైళ్లలో ఖైదీల కోసం స్మోకింగ్ ఏరియాలు ఏర్పాటు చేయాలని డిమాండ్**

**తన కష్టకాలంలో సోనూసూద్ ఆదుకున్నారని వెల్లడి**

**రూ. 1.5 కోట్లు డిపాజిట్ చేయడంతో శిక్షను సస్పెండ్ చేసిన హైకోర్టు**



సుమారు రూ.9 కోట్ల చెక్ బౌన్స్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న బాలీవుడ్ నటుడు రాజ్‌పాల్ యాదవ్ బుధవారం విడుదలయ్యారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో బయటకు వచ్చిన ఆయన, తన స్వగ్రామమైన షాజహాన్‌పూర్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జైలు అనుభవాలను పంచుకుంటూనే, ఓ వివాదాస్పద డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో ఉన్నట్లే జైళ్లలో కూడా ఖైదీల కోసం ప్రత్యేకంగా 'స్మోకింగ్ జోన్లు' ఏర్పాటు చేయాలని రాజ్‌పాల్ యాదవ్ కోరారు. "నేను పొగాకు వాడకాన్ని ప్రోత్సహించడం లేదు. సిగరెట్ మానేయడానికి చాలాసార్లు ప్రయత్నించాను. కానీ ఆ అలవాటు ఉన్నవారికి జైలు లోపల చాలా ఇబ్బందిగా ఉంటోంది" అని ఆయన వివరించారు. జైళ్లను శిక్షా కేంద్రాలుగా కాకుండా, మనుషులను మార్చే సంస్కరణ కేంద్రాలుగా చూడాలని సూచించారు. ఈ కేసులో తనకు ఎవరి సానుభూతి వద్దని, అప్పు తీర్చడానికి కొంత సమయం మాత్రమే కావాలని ఆయన కోరారు. "నేను భారత్‌లోనే పుట్టాను, నా పాస్‌పోర్ట్ మార్చుకోలేదు. నా దేశ కరెన్సీని మార్చుకోవాలని నాకు లేదు, నా సంపాదనను పెంచుకోవాలనుకుంటున్నాను" అని చమత్కరించారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు నటులు సోనూసూద్, గుర్మీత్ చౌదరి తన కుటుంబాన్ని ఆదుకున్నారని, వారికి రుణపడి ఉంటానని తెలిపారు. ఫిర్యాదుదారునికి రాజ్‌పాల్ యాదవ్ రూ. 1.5 కోట్లు డిపాజిట్ చేయడంతో, ఢిల్లీ హైకోర్టు మార్చి 18 వరకు ఆయన శిక్షను సస్పెండ్ చేస్తూ విడుదల ఉత్తర్వులు ఇచ్చింది. తన ఇంట్లో వివాహ వేడుక ఉన్నందున, రెండు రోజుల తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తానని ఆయన తెలిపారు.



# అండర్ 18... ఐశ్వర్య రాజేశ్ కొత్త సినిమా

**ఐశ్వర్య రాజేశ్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో రానున్న కొత్త సినిమా**

**'అండర్ 18' టైటిల్‌ను ఆవిష్కరించిన ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్**

**నిజ జీవిత ఘటనల ఆధారంగా ఎమోషనల్ క్రైమ్ డ్రామాగా రూపకల్పన**

**వెట్రిమారన్ శిష్యుడు కార్తీక్ పెరుమాల్‌సామి దర్శకత్వం**

**హోసూర్, చెన్నైలలో త్వరలో ప్రారంభం కానున్న షూటింగ్**

ప్రముఖ నటి ఐశ్వర్య రాజేశ్, నటుడు విక్రాంత్ ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి 'అండర్ 18' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ లుక్‌ను ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ ఆవిష్కరించడం విశేషం. ఈ చిత్ర దర్శకుడు కార్తీక్ పెరుమాల్‌సామి గతంలో వెట్రిమారన్ దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు. ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి. జగదీశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మద్రాస్‌కారన్' విజయం తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న చిత్రమిది. 'అండర్ 18' సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఒక ఎమోషనల్ క్రైమ్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. నేరం కారణంగా ప్రభావితమైన ఒక కుటుంబం యొక్క భావోద్వేగాలను, క్రైమ్ ప్రపంచంలోని క్రూరమైన కోణాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులోని అంతగా వెలుగులోకి రాని కొన్ని నేరాల నేపథ్యాన్ని దర్శకుడు ఈ కథ కోసం ఎంచుకున్నారని సమాచారం. సామాజిక వాస్తవికత, కుటుంబ భావోద్వేగాల కలబోతగా ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో కిశోర్‌తో పాటు